సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 27/02/2019**

**సెక్షన్ 35A, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 క్రింద (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), నిర్దేశాల జారీ – రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి. పూణే, మహారాష్ట్ర**

రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., పూణే, మహారాష్ట్ర, ఫిబ్రవరి 21, 2013 ఆదేశాలద్వారా, ఫిబ్రవరి 22, 2013 పనిముగింపు వేళనుండి, నిర్దేశాల పరిధిలోకి తేబడినది. తదుపరి నిర్దేశాలద్వారా, వీటి కాలపరిమితి ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ వచ్చింది. నవంబర్ 27, 2018 జారీచేసిన చివరి నిర్దేశాలు, ఫిబ్రవరి 28, 2019 వరకు అమలులో ఉన్నాయి.

రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసెటీలకు వర్తించేమేరకు) సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35 A, (సెక్షన్ 56తో కలిపి), క్రింద తమకు దఖలుపరచబడ్డ అధికారాలు వినియోగించి, పెన పేర్కొన్న బ్యాంకుకు, ఫిబ్రవరి 21, 2013 న జారీ చేయబడి ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ వచ్చి, చివరిసారి ఫిబ్రవరి 28, 2019 వరకు పొడిగించబడిన నిర్దేశాలు, ఫిబ్రవరి 26, 2019 తేదీ ఆదేశాలద్వారా, మరొక మూడు నెలల కాలం (అనగా మార్చ్ 01, 2019 నుండి మే 31, 2019 వరకు) సమీక్షకులోబడి, అమలులో కొనసాగుతాయని, ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది. పెన పేర్కొన్న నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఏ మార్పూ లేదు.

కాలపరిమితి పొడిగిస్తూ, ఫిబ్రవరి 26, 2019 జారీచేసిన నిర్దేశాల ప్రతి, ప్రజల సమాచారం కొరకు, రుపీ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో ప్రదర్శించబడినది.

పెన తెలిపిన పొడిగింపు / మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక స్థితి బాగా మెరుగయిందని రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లు, ఏమాత్రమూ భావించరాదు.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్ అడ్వైజర్**

పత్రికా ప్రకటన: **2018-2019/2047**